# 74th Independence Day Celebrations at Dravidian University

## ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఘనంగా 74వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

తేది: 15.08.2020

ద్రావిడ విశ్వవిద్యాలయంలో 74వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం వర్శిటీ ఇన్‌చార్జ్ వైస్-ఛాన్సలర్ ఆచార్య టి.అనురాధ, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.సుశీల నూతన అకడమిక్ భవనం ముందున్న గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా భాషాభవనం వద్దనున్న శ్రీకృష్ణదేవరాయులు విగ్రహానికి, మెయిన్ గేటు వద్దనున్న సరస్వతీదేవి విగ్రహానికి, ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు.

ఈ సందర్భంగా వర్శిటీ ఇన్‌చార్జ్ వైస్-ఛాన్సలర్ ఆచార్య టి.అనురాధ మాట్లాడుతూ... స్వాతంత్ర్యం సాధించి భారతదేశం అతి త్వరలో 75 సంవత్సరాలు పూర్తి చేసుకుంటోందని, కానీ మన స్వాతంత్ర్య సమరవీరులు కలలుగన్న భారతావని సాకారం చేసుకోలేకపోతున్నామని అన్నారు. ఎందుకంటే ఇప్పటికీ భారతదేశంలో ఆకలి సమస్య, నిరుద్యోగ సమస్య, పేదరికం వంటివి పట్టిపీడిస్తున్నాయని అన్నారు. వీటిని రూపుమాపాలంటే ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులై విద్య ద్వారా జనాభా పెరగకుండా, సహజ వనరులను, మానవ వనరులను సక్రమంగా వినియోగించుకుంటూ దేశాభివృద్ధికి తోడ్పాటునివ్వాలన్నారు. మన సమాజంలో ప్రతి ఒక్కరూ హక్కుల మీద ఉన్న శ్రద్ధ బాధ్యతలపై చూపడం లేదన్నారు. ప్రస్తుత కరోనా విపత్కర పరిస్థితుల్లో విశ్వవిద్యాలయ ఉద్యోగులు మరింత బాధ్యతగా పనిచేసి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్ది సమాజానికి ఉపయోగపడే పనుల్లో నిమగ్నమవ్వాలని పిలుపునిచ్చారు.

కరోనా పరిస్థితి దృష్ట్యా బోధన, బోధనేతర సిబ్బంది సామాజిక దూరం పాటిస్తూ మాస్కులను ధరించి పాల్గొనగా వర్శిటీ వీసీ ఆచార్య టి.అనురాధ, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.సుశీల స్వీట్లను పంచిపెట్టారు.










Freedom is always
and exclusively freedom
for the one who thinks
differently.
Rosa Luxemburg


BASAVA BHAVAN





